PRABHATA GAMANAM
ప్రభాత గమనం
తెలుగు దినపత్రిక

శనివారం 21, ఫిబ్రవరి 2026 | సంపుటి :01 | సంచిక :2 | పేజీలు :3

‘ఆపరేషన్ కగార్-2’ ను
## తక్షణమే నిలిపివేయాలి

- కర్రెగుట్టల్లో బలగాలను వెనక్కి రప్పించాలి
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

03




### తెలంగాణలో
## ఏఐ స్టార్టప్ విలేజ్

- కేంద్రంలో ఏఐ మంత్రిత్వ శాఖ ఉండాలి : ఎనుముల రేవంత్ రెడ్డి
- ఢిల్లీలో ఏఐ సదస్సులో పాల్గొన్న ముఖ్యమంత్రి

కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సదస్సు (ఏఐ సమ్మిట్)కు దేశ, విదేశాల నుంచి అతిథులు హాజరైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తెలంగాణ నుంచి హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏఐ సదస్సులో ప్రసంగించారు. ప్రస్తుతం టెక్నాలజీ ప్రపంచం దూసుకెళ్తోందని పేర్కొన్న రేవంత్ రెడ్డి.. అందులో ఏఐ రాకతో మరింత వేగం పెరిగిందని తెలిపారు. అదే సమయంలో ఈ ఏఐ టెక్నాలజీలో భారత్ కూడా పరుగులు పెట్టాలంటే దాని కోసం కేంద్ర ప్రభుత్వంలో స్పెషల్ గా ఒక మంత్రిత్వ శాఖ ను రూపొందించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి రేవంత్ రెడ్డి హితవు పలికారు.

— ప్రభాత గమనం, హైదరాబాద్

### దేవాదుల ప్రాజెక్టుపై
## సర్కార్ నిర్లక్ష్యం


- పనులు ఒక్క అడుగైనా కదలడం లేదు..
- ఇది ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం
- మాజీ మంత్రి హరీశ్ రావు మండిపాటు


03

### కేసముద్రం మున్సిపాలిటీలో
# పారిశుధ్యం అస్తవ్యస్తం..

- దోమల నివారణకు చర్యలు శూన్యం
- నిర్లక్ష్యంగా సంబంధిత అధికారులు
- ప్రజల ప్రాణాలంటే లెక్క లేదా?
- దోమల నివారణ చర్యలు చేపట్టాలని ప్రజల డిమాండ్

2









కేసముద్రం మున్సిపాలిటీలో దోమల బెడతతో ప్రజలు వేగలేక పోతున్నారు. చీకటి పడితే చాలు ముసురుతున్న దోమలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దోమల బెడదను తట్టుకునేందుకు ప్రజలు మస్కిటో కాయిల్స్, అగరవత్తుల వంటివి వినియోగించాల్సి వస్తుంది. చీకటి పడితే చాలు దోమల బెడద భరించలేకపోతున్నామని కేసముద్రం మున్సిపాలిటీ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దోమల నివారణకు మున్సిపాలిటీ ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. సాధారణంగా సంధ్యా సమయంలో ఇంటి తలుపులు తెరిచి ఉంచుతారు. కానీ కేసముద్రం మున్సిపాలిటీలో దోమల బెడద వల్ల తలుపులు మూసి ఉంచే పరిస్థితి నెలకొన్నది. రాత్రివేళ బయట కూర్చోవాలంటే దోమలతో ఇబ్బంది గా మారిందని స్థానికులు పేర్కొంటున్నారు. చిరు వ్యాపారులు, మెకానికులు దోమల బెడదతో టేబుల్ ఫ్యాన్లు పెట్టుకొని మరి పనులు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వేకువజామున పాలు పితకాలన్న ఫ్యాన్ లు పెట్టుకోవాల్సి వస్తుందని పలువురు పేర్కొన్నారు. గత 20 రోజులుగా దోమల సమస్య మరింత పెరిగిందని మున్సిపాలిటీ ప్రజలు చెబుతున్నారు.

— మహబూబాబాద్, ప్రభాత గమనం

శనివారం
21.02.2026
www.prabhatagamanam.com


PRABHATA GAMANAM ప్రభాత గమనం తెలుగు దినపత్రిక

## కేసముద్రం మున్సిపాలిటీలో

# పారిశుధ్యం అస్తవ్యస్తం..

- దోమల నివారణకు చర్యలు శూన్యం
- నిర్లక్ష్యంగా సంబంధిత అధికారులు
- ప్రజల ప్రాణాలంటే లెక్క లేదా?
- దోమల నివారణ చర్యలు చేపట్టాలని ప్రజల డిమాండ్



**మహబూబాబాద్, ఫిబ్రవరి 20,(ప్రభాత గమనం) :**

కేసముద్రం మున్సిపాలిటీలో దోమల బెడదతో ప్రజలు వేగలేక పోతున్నారు. చీకటి పడితే చాలు ముసురుతున్న దోమలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దోమల బెడదను తట్టుకునేందుకు ప్రజలు మస్కిటో కాయిల్స్, అగరవత్తుల వంటివి వినియోగించాల్సి వస్తుంది. చీకటి పడితే చాలు దోమల బెడద భరించలేకపోతున్నామని కేసముద్రం మున్సిపాలిటీ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దోమల నివారణకు మున్సిపాలిటీ ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. సాధారణంగా సంధ్యా సమయంలో ఇంటి తలుపులు తెరిచి ఉంచుతారు. కానీ కేసముద్రం మున్సిపాలిటీలో దోమల బెడద వల్ల తలుపులు మూసి ఉంచే పరిస్థితి నెలకొన్నది. రాత్రివేళ బయట కూర్చోవాలంటే దోమలతో ఇబ్బంది గా మారిందని స్థానికులు పేర్కొంటున్నారు. చిరు వ్యాపారులు, మెకానికులు దోమల బెడదతో టేబుల్ ఫ్యాన్లు పెట్టుకొని మరి పనులు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వేకువజామున పాలు పితకాలన్న ఫ్యాన్ లు పెట్టుకోవాల్సి వస్తుందని పలువురు పేర్కొన్నారు. గత 20 రోజులుగా దోమల సమస్య మరింత పెరిగిందని మున్సిపాలిటీ ప్రజలు చెబుతున్నారు.

**- పారిశుధ్యం అస్తవ్యస్తం**

కేసముద్రం మున్సిపాలిటీలో 16 వార్డులున్నాయి. పారిశుధ్య నిర్వహణ కోసం సుమారు 50 మందికి పైగా కార్మికులు ఉన్నారు. కానీ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించక పోవడంతో డ్రైనేజీలు దోమలకు నిలయంగా మారాయి. మరోవైపు వ్యర్థాలు నిండిపోవడంతో మురుగునీరు ఎక్కడికక్కడే నిలిచిపోతుంది. ఈ పరిస్థితి దోమల వృద్ధికి అనుకూలంగా మారింది. అమీనాపురం, కేసము ద్రం విలేజ్, కేసముద్రం స్టేషన్ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది. డ్రైనేజీలు కంపు కొడుతుండగా దోమల బెడద రోజురోజుకు పెరిగిపోతుంది..

**- దోమల నివారణకు చర్యలు శూన్యం...**

కేసముద్రం మున్సిపాలిటీలో దోమల నివారణ చర్యలు కానరావడం లేదని ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఫాగింగ్ యంత్రాలు వినియోగించడం లేదని విమర్శలు ఉన్నాయి. డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ బ్లీచింగ్ పౌడర్ చల్లకపోవడంతో దోమల బెడద పెరుగుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. దోమల నివారణ కోసం పకడ్బందీ చర్యలు చేపట్టకపోవడంతో ప్రజలు అనారోగ్యం బారిన పడే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని కేసముద్రం మున్సిపాలిటీ ప్రజలు కోరుతున్నారు...

### దోమల నివారణకు చర్యలు చేపట్టాలి

**- వాంకుడోత్ తరుణ్ నాయక్...**



దోమల బెడదతో వీధులలో ఉండలేని పరిస్థితి. డ్రైనేజీలలో వ్యర్థాలు పెరిగి దుర్వాసన వెదజల్లుతున్నారు. దోమల వల్ల అనారోగ్యం బారిన పడే అవకాశం ఉంది. నూతనంగా ఏర్పాటైన మున్సిపాలిటీని పారిశుద్ధ్య రహిత పట్టణంగా తీర్చిదిద్దాలని అధికారులను కోరుతున్నాం. అధికారులు స్పందించి వ్యర్థాలను తొలగించాలని దోమల నివారణకు చర్యలు చేపట్టాలని కోరుతున్నాం.



## మొబైల్ సర్వీస్ సెంటర్ ప్రారంభం

**- ప్రారంభించిన కౌన్సిలర్ తరాల వీరేష్ యాదవ్**

కేసముద్రం ఫిబ్రవరి 20(ప్రభాత గమనం): కేసముద్రం మండల కేంద్రంలోని ఉప్పరపల్లి రోడ్డులో ఉజ్వల్ మొబైల్ సర్వీస్ సెంటర్ ను శుక్రవారం నాడు 12వ వార్డు కౌన్సిలర్ తరాల వీరేష్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల ప్రజలందరూ ఉజ్వల్ మొబైల్ సర్వీస్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మొబైల్ కు సంబంధించిన అన్ని సర్వీసులు చేయబడ తాయని తెలిపారు. షాపు యజమాని సామల మల్లేష్ కు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామల నరసయ్య, వెంకన్న, సూరి తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బతిన పంటలకు

# నష్టపరిహారం చెల్లించాలి

**- ఎంసీపీఐయూ పార్టీ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న**

కేసముద్రం ఫిబ్రవరి 20(ప్రభాత గమనం) : రైతులు ఖరీఫ్ సీజన్లో నష్టపోయిన పంటలకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని ఎంసిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు మండలం లోని వ్యవసాయ శాఖ కార్యాలయంలోని అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కంచ వెంకన్న మాట్లాడుతూ....గత సంవత్సరంలో ఖరీఫ్ పంటలు విపరీతమైన వరదలతో దెబ్బతిన్నాయని తెలిపారు. అట్టి నష్టాన్ని ప్రభుత్వ ఆదేశాలతో వ్యవసాయాధికారులు సర్వేలు చేశారని పేర్కొన్నారు. కానీ ప్రభుత్వము సర్వే చేయించి కాలం గడిచిపోతున్న ఇప్పటివరకు అట్టి నష్టపరిహారం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇప్పటికైనా నష్టపోయిన రైతుల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే నష్టపరిహారాన్ని రైతుల యొక్క ఖాతాలలో జమ చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే దశలవారీగా పోరాటాలు చేపడతామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు పార్టీ మండల సహాయ కార్యదర్శి బొల్లోజు రామ్మోహన చారి,ఏఐసీటియు కార్మిక సంఘం నాయకులు మాచర్ల వెంకన్న,కంచ అశోక్,ఎన్సల రవి తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

**- 12వ వార్డ్ మెంబర్ మంద ప్రవీణ్**



కేసముద్రం ఫిబ్రవరి 20(ప్రభాత గమనం): ఉప్పరపల్లి గ్రామం లోని హరిజన వాడలో అర్హులైన నిరుపేద లందరికీ రెండవ విడతలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని గ్రామ వార్డు మెంబర్ మంద ప్రవీణ్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం నాడు పత్రిక ప్రకటన విడుదల చేసి మాట్లాడారు..మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు పార్టీ కార్యకర్తలకు, కాంగ్రెస్ నాయకుల అనుచరులకే పట్టం కట్టారని విమర్శించారు. రెండవ విడతలోనైనా అసలైన నిరుపేదలను గుర్తించి వారికి కేటాయించాలని తెలిపారు. గూడు నీడలేని నిరుపేదలు హరిజనవాడలో ఉన్నారని, వారికి 15 నుంచి 20 ఇండ్లను కేటాయించి లబ్ధి చేకూర్చాలని డిమాండ్ చేశారు. పార్టీలకతీతంగా అసలైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కేంద్రంలో ఏఐ మంత్రిత్వ శాఖ ఉండాలి

- తెలంగాణలో ఏఐ స్టార్టప్ విలేజ్ ఏర్పాటు చేస్తాం: రేవంత్ రెడ్డి
- ఢిల్లీలో ఏఐ సదస్సులో పాల్గొన్న ముఖ్యమంత్రి



**ప్రభాత గమనం, హైదరాబాద్ :**

కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సదస్సు (ఏఐ సమ్మిట్)కు దేశ, విదేశాల నుంచి అతిథులు హాజరైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తెలంగాణ నుంచి హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏఐ సదస్సులో ప్రసంగించారు. ప్రస్తుతం టెక్నాలజీ ప్రపంచం దూసుకెళ్తోందని పేర్కొన్న రేవంత్ రెడ్డి.. అందులో ఏఐ రాకతో మరింత వేగం పెరిగిందని తెలిపారు. అదే సమయంలో ఈ ఏఐ టెక్నాలజీలో భారత్ కూడా పరుగులు పెట్టాలంటే దాని కోసం కేంద్ర ప్రభుత్వంలో స్పెషల్‌గా ఒక మంత్రిత్వ శాఖను రూపొందించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి రేవంత్ రెడ్డి హితవు పలికారు. ఏఐ వినియోగం, కంట్రోల్, మార్గదర్శకాలు, నేషనల్ సెక్యూరిటీ వంటి అంశాలను ఈ మంత్రిత్వ శాఖ అత్యవసరం అని పేర్కొన్నారు. ప్రపంచ టెక్ దిగ్గజాలన్నీ ఈ ఏఐ సదస్సుకు వచ్చాయని.. మనం చేసే ఆలోచనలే జీవితాలు మార్చేస్తాయని తెలిపారు. మనుషుల కంటే ఏఐకి మరిన్ని ఎక్కువ తెలివితేటలు ఉన్నాయని రేవంత్ రెడ్డి వెల్లడించారు. అయితే ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా ఏఐ టెక్నాలజీలో పోటీ మొదలైందని.. ఏఐలో కొన్ని దేశాలు, కంపెనీలు చాలా అడ్వాన్స్‌డ్‌గా ఉన్నాయని రేవంత్ రెడ్డి తెలిపారు. గతంలో పారిశ్రామిక విప్లవాల్లో అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోలేకపోవడాన్ని గుర్తు చేసిన సీఎం రేవంత్.. ఈసారి భారత్ అలాంటి తప్పిదం చేయకూడదని ముందస్తు జాగ్రత్తలు చేశారు. ప్రపంచ వ్యాప్తంగా సర్వీసులు, సాఫ్ట్‌వేర్ రంగాల్లో అప్రతిహత విజయాలు దక్కించుకున్న భారత్.. ప్రపంచ స్థాయి కోర్ టెక్నాలజీ ఉత్పత్తుల్లో కూడా నాయకత్వం వహించాలని పిలుపునిచ్చారు. ఏఐ అందుబాటులోకి వస్తున్న నేపథ్యంలో ఉద్యోగాల కోతపై వస్తున్న ఆందోళనలను ప్రస్తావించిన సీఎం రేవంత్ రెడ్డి.. ఏఐ కారణంగా కొన్ని రంగాల్లో ఉద్యోగాలు పోవడం ఖాయమన్నారు. అదే సమయంలో మనం కొత్తగా స్కిల్స్ నేర్చుకోవడం, ఉన్న వాటిని అప్ గ్రేడ్ చేసుకోవడం ద్వారా కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏఐ స్టార్టప్‌లకు సపోర్టు చేసేందుకు జాతీయ ఏఐ నిధి ఏర్పాటు చేయాలని రేవంత్ రెడ్డి ప్రతిపాదించారు. దేశవ్యాప్త ఏఐ ఆవిష్కరణల కోసం ఏఐ స్టార్టప్ విలేజ్‌ను తెలంగాణలో ఏర్పాటు చేసేందుకు తమ ప్రభుత్వం రెడీగా ఉందని ప్రకటించారు.

## మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి అస్వస్థత



**ప్రభాత గమనం, హైదరాబాద్ :**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి ఒక్కసారిగా అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయన్ను వెంటనే హైదరాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రికి తరలించారు.

**కారణం ఏమిటి?**

జీవన్ రెడ్డి ప్రస్తుతం తీవ్రమైన వాంతులు, విరేచనాలతో బాధ పడుతున్నట్లు తెలుస్తోంది. ఆహారం వికటించడం లేదా ఇన్ఫెక్షన్ కారణంగా ఈ సమస్య తలెత్తి ఉండవచ్చని వైద్యులు ప్రాథమికంగా భావిస్తున్నారు. ఇంట్లోనే ప్రాథమిక చికిత్స తీసుకున్నప్పటికీ.. పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆయనను వెంటనే హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రత్యేక వైద్య బృందం ఆయనకు పరీక్షలు నిర్వహిస్తోంది. అలాగే ఆయనకు డీహైడ్రేషన్ రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని, ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి స్థిరంగానే ఉందని వైద్యులు స్పష్టం చేశారు.



# దేవాదుల ప్రాజెక్టుపై సర్కార్ నిర్లక్ష్యం

- పనులు ఒక్క అడుగైనా కదలడం లేదు..
- ఇది ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం
- మాజీ మంత్రి హరీశ్ రావు మండిపాటు

**ప్రభాత గమనం, హనుమకొండ :**

దేవాదుల ఎత్తిపోతల పథకం పట్ల ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్యం వహిస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. హనుమకొండ జిల్లాలోని దేవన్నపేట పంప్‌హౌస్‌ను శుక్రవారం సందర్శించారు. బీఆర్ఎస్ హయాంలో నీటి కేటాయింపులను 60 టీఎంసీలకు పెంచి ప్రాజెక్టును పరుగులు పెట్టించామని, ఆయకట్టును కూడా 47 వేల ఎకరాల నుంచి 3.17 లక్షల ఎకరాలకు విస్తరించి రైతులకు మేలు చేకూర్చామని వివరించారు. ప్రస్తుత ప్రభుత్వం కనీస నిర్వహణ ఖర్చులు భరించలేక ప్రాజెక్టును గాలికి వదిలేసిందని హరీశ్‌రావు ఆరోపించారు. కేవలం రూ.8 కోట్ల నిర్వహణ నిధులు లేక మోటార్లను నడపడం లేదని, దీనివల్ల గండిరామారంతో పాటు ఇతర లిఫ్టులు కూడా బంద్ అయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవన్నపేట పంప్‌హౌస్‌లోని మూడు మోటార్లు మరమ్మతులకు గురయ్యాయని అధికారులు చెబుతున్నారని, ఇది ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఏర్పాటు చేసిన మోటార్లను కూడా సరిగ్గా నిర్వహించలేకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా నిర్లక్ష్యం వీడి పనులు పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# క్రీడల కేంద్రంగా ఓరుగల్లు..

- ప్రతిభను గుర్తించేందుకే సీఎం కప్
- ఎంపీ కడియం కావ్య
- అట్టహాసంగా సీఎం కప్ అథ్లెటిక్స్ పోటీలు




**ప్రభాత గమనం, వరంగల్ :**

క్రీడాకారులకు కావలసిన కనీస సౌకర్యాలను సమకూరుస్తూ వారిని అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా సీఎం కప్ క్రీడలు నిర్వహిస్తున్నట్లు వరంగల్ ఎంపీ కడియం కావ్య తెలిపారు. సీఎం కప్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలు శుక్రవారం సాయంత్రం హనుమకొండ జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. ప్రతిభ ఉండి ప్రోత్సాహం కరువైన నైపుణ్యం గల క్రీడాకారులను గుర్తిస్తూ వారిని ప్రోత్సహించేందుకు ఈ పోటీలు దోహదపడతాయన్నారు. వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ అన్ని రంగాలతో పాటు క్రీడారంగాన్ని ప్రోత్సహించాలనే సంకల్పంతో స్వతహాగా క్రీడాకారుడైన ముఖ్యమంత్రి నేతృత్వంలో గత రెండేళ్లుగా గణనీయంగా క్రీడల అభివృద్ధి జరిగిందన్నారు. జిల్లా క్రీడలు యువజన అధికారి అశోక్ కుమార్ మాట్లాడుతూ 33 జిల్లాల నుండి దాదాపు 1600 మంది క్రీడాకారులు హాజరైనట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సారంగపాణి, వరంగల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ చైర్మన్ గట్టు మహేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## 'ఆపరేషన్ కగార్-2' ను తక్షణమే నిలిపివేయాలి

- కర్రెగుట్టల్లో బలగాలను వెనక్కి రప్పించాలి
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

ప్రభాత గమనం, హైదరాబాద్ : 'ఆపరేషన్ కగార్-2' పేరుతో కర్రెగుట్టల అటవీ ప్రాంతాన్ని వేలాది మంది సాయుధ బలగాలు చుట్టుముట్టి, మావోయిస్టులను హతమార్చడాన్ని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నదని రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. గ్రేహౌండ్స్, సీఆర్పీఎఫ్, కోబ్రా బలగాలను తక్షణమే వెనక్కి రప్పించి, కూంబింగ్‌ను నిలిపివేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మావోయిస్టులు ఎలాంటి హింసాత్మక ఘటనలకు పాల్పడటంలేదని, ప్రభుత్వంతో చర్చలు జరిపేందుకు సిద్ధమని ప్రకటించారని గుర్తుచేశారు. వారంతా జనజీవన స్రవంతిలోకి వచ్చే విధంగా చర్చలు జరపాలని వివిధ రాజకీయ పార్టీలు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు కేంద్రానికి ఎన్ని విజ్ఞప్తులు చేసినా బేఖాతరు చేస్తోందన్నారు. తక్షణమే ఈ మారణకాండను నిలిపివేయాలని జాన్ వెస్లీ డిమాండ్ చేశారు.

# రెస్టారెంట్ లో పేలిన ఇడ్లీ స్టీమర్..

- సిబ్బందికి తీవ్ర గాయాలు, కష్టమర్ల పరుగులు

**ప్రభాత గమనం, హైదరాబాద్ :**

హైదరాబాద్ ఎల్బీ నగర్‌లో ఉన్న చట్నీస్ హోటల్‌లో భారీ పేలుడు చోటు చేసుకుంది. ఆర్కేపురం ప్రాంతంలోని చట్నీస్ రెస్టారెంట్ కిచెన్‌లో ఉన్న ఇడ్లీ స్టీమర్ పేలిపోవడంతో ఈ ప్రమాదం జరిగింది. ఒకేసారి భారీ పేలుడు శబ్దం రావడంతో.. అందులో ఉన్న కస్టమర్లు భయంతో పరుగు పరుగున బయటకు వెళ్లిపోయారు. ఇక భారీ శబ్దంతో ఇడ్లీ స్టీమర్ పేలిన ఘటనలో అక్కడే ఉన్న సిబ్బందికి గాయాలు అయ్యాయి. హుటాహుటిన వారిని దగ్గర్లో ఉన్న ఆస్పత్రికి తరలించి ట్రీట్‌మెంట్ అందిస్తున్నారు. ముగ్గురు హోటల్ సిబ్బందికి తీవ్ర గాయాలు కాగా.. ఒకరి తలకు బలమైన గాయమైనట్లు డాక్టర్లు వెల్లడించారు. మరో ఇద్దరు సిబ్బందికి.. కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయని పేర్కొన్నారు. ప్రస్తుతం వారి పరిస్థితి స్థిరంగా ఉన్నట్లు తెలిపారు. ఇక చట్నీస్ హోటల్‌లో పేలుడు జరిగిందన్న సమాచారం తెలుసుకున్న ఎల్బీ నగర్ పోలీసులు.. వెంటనే ఘటనా స్థలికి చేరుకుని.. సహాయక చర్యలు చేపట్టారు. అధిక వేడి కారణంగానే ఇడ్లీ స్టీమర్ పేలినట్లు ప్రాథమికంగా పోలీసులు అంచనాకు వచ్చారు.

## మున్సిపల్ చైర్మన్ ను కలిసిన జూకంటి కుమారస్వామి



కేసముద్రం ఫిబ్రవరి 20(ప్రభాత గమనం): కేసముద్రం మున్సిపాలిటీ నూతన చైర్మన్ గా ఎన్నికైన బానోత్ సునీత వెంకన్నను బేరువాడ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జూకంటి కుమారస్వామి శుక్రవారం నాడు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్ ను శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కేసముద్రం మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపించాలని, మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చి దిద్దాలని కుమారస్వామి కోరారు.